రత్నగిరికి జంబో పాలకమండలి

ప్రజాశక్తి-అన్నవరం

అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానానికి ప్రస్తుతమున్న పాలకమండలి బోర్డుకు మరో ఏడుగురు సభ్యులను ప్రత్యేక ఆహ్వానితులుగా నియమిస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో రత్నగిరి ఆలయానికి జంబో పాలకమండలి ఏర్పాటయ్యింది. ప్రస్తుతం ఉన్న పాలకమండలిలో చైర్మన్‌తో కలిపి 16 మంది సభ్యులు ఉండగా ఇటీవల నాయీ బ్రాహ్మణ సంఘం నుంచి ఒకరిని నియమించారు. ఏడుగురితో కలిపి 24 మంది మందితో పాలకమండలి ఏర్పాటయ్యింది. నూతనంగా ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రత్తిపాడు ఎంఎల్‌ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్, సిహెచ్‌వి.సూర్యనారాయణ, మోరంపూడి రంగనాయకులు, మొగలి మణిక్యాలరావు, గుండు బుగ్గల బలుసులరావు, నల్లమల్లి గాంధీ రెడ్డి, జివివి సూర్యనారాయణ ఉన్నారు.

అరకొరగానే పొలం బడి

- లక్ష్యాన్ని కుదించిన ప్రభుత్వం
- నిర్వహణకు నిధుల కొరత
- మెలకువలు తెలియని రైతులు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

వ్యవసాయశాఖ ఖరీఫ్ ప్రణాళికలో భాగంగా ఏటా ఖరీఫ్, రబీ సీజన్లలో జిల్లాలో సాగు లక్ష్యాన్ని నిర్ధేశించడంతో పాటు ఏయే పంటలు ఎంత విస్తీర్ణంలో సాగవుతాయి. వాటికి రాయితీపై ఎన్ని విత్తనాలు అందించాలి, ఎరువులు ఎంత అవసరం ఇలా అన్నివిధాలుగా ప్రణాళిక సిద్ధం చేయడంతోపాటు రైతులకు సాగులో మెళకువలను తెలియజేయడం కోసం పొలం బడుల నిర్వహణకు లక్ష్యాన్ని నిర్ధేశించి ఆ దిశగా కార్యాచరణను అమలు చేస్తారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో కాకినాడ జిల్లాలో 378 పొలంబడులను ఏర్పాటు చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ లక్ష్యం పెట్టుకోగా ప్రభుత్వం వాటి నిర్వహణకు ఈసారి నిధుల్లో కోత విధించింది. దాంతో చేసేదేమీ లేక అధికారులు లక్ష్యాన్ని కుదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఈ ఏడాది జిల్లాలో 2.61 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ పంటలు పండుతాయని వ్యవసాయ శాఖ లక్ష్యంగా నిర్ధేశించింది. ఇందులో వరి 2,31,245 ఎకరాలు, పత్తి 6,250, చెరకు 2,647, మిగిలిన విస్తీర్ణంలో ఇతర పంటలు సాగవనున్నాయి. రైతులకు ఆరోగ్యకరమైన పంటలను పండించే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు పొలంబడుల కార్యక్రమంలో ద్వారా అవగాహన కల్పిస్తారు. ప్రతి సీజన్లో విత్తనాలు వేసినప్పటి నుంచి పంట కోసి చేతికి అందే వరకూ రైతులకు సమగ్రమైన సూచనలు, సలహాలు ఇస్తారు. తద్వారా పంటలను నష్టపోకుండా కాపాడుకునే అవకాశం ఉంటుంది. ఎలుకల బెడద, చీడపీడల నుంచి పంటను ఏ విధంగా సంరక్షించుకోవాలనే అంశాలపై వివరిస్తారు. 14 వారాలపాటు 25 ఎకరాలకు ఒక పొలంబడిని ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాల్లో 30 మంది రైతులకు సమాచారం తెలియజేస్తారు. ఇక్కడ తెలుసుకున్న రైతులు మిగిలిన వారికి ఆయా అంశాలను వివరిస్తారు.

పిఠాపురం మండలం విరవాడలో పొలంబడి

లక్ష్యం నిర్లక్ష్యం

గతంలో జిల్లావ్యాప్తంగా ప్రతి సీజన్‌లో మండలానికి 10 నుంచి 15 పొలంబడులు కార్యక్రమాలను నిర్వహించేవారు. అధిక దిగుబడులను సాధించడం, సస్యరక్షణ, మేలైన సాగు పద్ధతులు, చీడపీడల నివారణ, సేంద్రీయ ఎరువుల తయారీ విధానం వంటి అనేక అంశాలపై అవగాహన కల్పించేవారు. గతేడాది కూడా ఎక్కువగానే నిర్వహించారు. ఈ ఏడాది నుంచి ప్రభుత్వ ఆదేశాలతో కార్యక్రమాలను పూర్తిగా కుదించారు. ప్రతి మండలానికి కేవలం 2 నుంచి 3 పొలంబడులను మాత్రమే నిర్వహిస్తున్నారు. పిఠాపురం వ్యవసాయ శాఖ సబ్ డివిజన్లో గత ఖరీఫ్ లో పిఠాపురం, యు.కొత్తపల్లి, గొల్లప్రోలు మండలాల పరిధిలో 35 పైనే నిర్వహించగా ఈ సంవత్సరం కేవలం 7 మాత్రమే నిర్వహించాలని ఆదేశాలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వీటిలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఒకటి, వ్యవసాయ సహాయకుడు మరొకటి నిర్వహించాల్సి ఉంది. ఒక్కో పొలంబడి నిర్వహణకు ప్రభుత్వం రూ.20 వేలు నిధులను కేటాయించేది. గతేడాది ఖరీఫ్ సీజన్లో సుమారు రూ.48 లక్షలు కేటాయించగా ఈ సంవత్సరం కేవలం రూ.10 లక్షల లోపే కేటాయించింది.

కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులు

సమస్యలపై నర్సింగ్ విద్యార్థుల ధర్నా

ప్రజాశక్తి-కాకినాడ

నగరంలోని ఎల్విన్ పేటలోని నేషనల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థినులు, వారి తల్లిదండ్రులతో కలిసి శుక్రవారం కలెక్టర్ కార్యాలయం వరకూ ర్యాలీ, ధర్నా చేశారు. నర్సింగ్ కళాశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని, అర్హత ఉన్న అధ్యాపకులతో పాఠాలు చెప్పించాలని, వాచ్‌మేన్, వార్డెన్ పోస్టులు భర్తీ చేయాలని, అసభ్య పదజాలంతో మాట్లాడుతున్న కాలేజ్ ఎమ్‌డి ఎం.వెంకటరావుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనేకసార్లు సమస్యలపై ఎమ్‌డి దృష్టికి తీసుకెళ్లినా స్పందించకపోవడంతోఉదయం 8.30 గంటల నుంచి టిఫిన్, భోజనం చేయకుండా సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యార్థినులు నిరసన తెలిపారు. అనంతరం కలెక్టరేట్‌లో ఎఒ శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి.వరహాలు, నాయకులు టి.రాజా మాట్లాడుతూ బిఎస్‌సి నర్సింగ్ చదువుతున్న విద్యార్థులకు బిఎస్‌సి విద్యార్థులతో పాఠాలు చెప్పించడం దారుణం అన్నారు ఎంఎస్‌సి అర్హత ఉన్న అధ్యాపకులతో పాఠాలు చెప్పించాలని, వాచ్మేన్, వార్డెన్, అయాలు పోస్టులు వేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల పట్ల అసభ్య పదజాలంతో ఉపయోగించిన మేనేజింగ్ డైరెక్టర్ ఎం.వెంకటరావు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కళాశాలకు సంబంధించిన పేరుతో బోర్డు కూడా ఏర్పాటు చేయకుండా ఐదంతస్తుల అపార్ట్‌మెంట్‌లో ఎటువంటి అనుమతి లేకుండా, ఫైర్ సేఫ్టీ లేకుండా నిర్వహిస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జయరాం, నందన, అనూష, సుశీల, ప్రసన్న, డింపుల్, తల్లిదండ్రులు బిస్మిల్, నారాయణరావు, రంగారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి వారి ఓట్లను తొలగిస్తున్న జగన్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఓటమి భయంతో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లను జగన్ రెడ్డి తొలగిస్తున్నాడని మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు, ఎస్‌విఎస్.వర్మ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్ల తొలగింపుపై ప్రైవేట్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా వైసిపి నాయకులు దరఖాస్తు చేస్తున్న ఫారం-7పై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ శుక్రవారం వారుకలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారికి వినపత్రం అందజేసారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఓటమి భయంతో టిడిపి సానుభూతిపరుల ఓట్లు తొలగింపు కోసం కాకినాడ జిల్లావ్యాప్తంగా 52,941, కాకినాడ సిటీ నియోజకవర్గం నుండి అత్యధికంగా 20,159 ఫారం-7 దరఖాస్తులు చేశారన్నారు. ఓటమి భయంతో కాకినాడ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఒకే డెస్క్ ఇంటర్నెట్ సెంటర్ కింద ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నకిలీ ఫారమ్ నెం.7 దరఖాస్తులతో కాకినాడ అర్బన్ నియోజకవర్గం యొక్క ఎన్నికల జాబితా నుండి 13000 మంది ఓటర్లను తొలగించటకు కుట్రలు పన్నుతున్నారన్నారు. సంబంధిత విషయంపై పూర్తి ఆధారాలతో కేంద్ర ఎన్నికల కమిషనర్‌కు, రాష్ట్ర ఎన్నికల కమిషన్ అధికారికి ఫిర్యాదు చేశారన్నారు. కాకినాడ నగరంలో ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా ఫారం-7ను దరఖాస్తు చేయిస్తున్న నేరస్తులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. కాకినాడ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, మున్సిపల్ అదనపు కమిషనర్ సహకారంతో వైసిపి నాయకులు ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇటువంటి తప్పుడు చర్యలకు అధికారులు సహకరించడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ పాల్గొన్నారు.

ఎఒకు ఫిర్యాదు చేస్తున్న వనమాడి, వర్మ

గరికపాటి రాజారావుకు ఘన నివాళి

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రజానాట్యమండలి వ్యవస్థాపక సభ్యుడు, ప్రజా కళలకు గుర్తింపు తెచ్చిన డాక్టర్ గరికపాటి రాజారావు 60వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. చంద్ర మాంపల్లిలో స్నేహ ఆర్ట్స్ ఆధ్వర్యంలో వర్ధంతి సభ నిర్వహించారు. గరికపాటి చిత్రపటానికి సీనియర్ కళాకారులు గొందేశి రాము పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేదారి నాగు, మంతెన సత్తిబాబు, మాగాపు నాగు, దేవాడ పాపేశ్వరరావు, కంటి బోయిన ప్రసాద్, రెడ్డి బాబు పాల్గొన్నారు.

రాజారావుకు నివాళులర్పిస్తున్న కళాకారులు

విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చాటాలి

ప్రజాశక్తి -తాళ్లరేవు

ప్రతి ఆటలోనూ పాల్గొని విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని చాటాలని ఎంపిపి రాయుడు సునీత అన్నారు. తాళ్లరేవు హైస్కూల్లో అండర్ 14, అండర్ 17 బాలురు, బాలికలకు నిర్వహించిన మండల స్థాయి అథ్లెటిక్స్ పోటీలను ఆమె శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి రాయుడు సునీత మాట్లాడారు. విద్యార్థుల నైపుణ్యాలను వెలికి తీసేందుకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. దీనిలో భాగంగా 100 మీటర్లు, 600 మీటర్లు, 800 మీటర్లు పరుగు పందెం, షాట్ పుట్ వంటి క్రీడలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్ష, కార్యదర్శులు కాదా గోవింద కుమార్, రాయుడు గంగాధర్, మాజీ జెడ్‌పి చైర్మన్ దున్న జనార్ధన్ రావు, ఎంఇఒలు ఎ.మంగాయమ్మ, ఉమ, నాయకులు శ్రీమన్నారాయణ, చలపతి, రత్నకుమారి, దున్నా రాంబాబు, పోసియ్య, తాళ్లరేవు హై స్కూల్ హెచ్ఎం ఆశాలత, మండలంలోని పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ తంబి, 12 పాఠశాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న ఎంపిపి సునీత

ఇమ్యునైజేషన్ అధికారిగా రత్నకుమార్

ప్రజాశక్తి-కాకినాడ

జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిగా డాక్టర్ కె.రత్నకుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో టీకాలు, ప్రభుత్వ ప్రాధాన్యత ఆరోగ్య కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా అధికారుల సూచనలతో జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తామని వెల్లడించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి. డాక్టర్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. రత్నకుమార్ ను పలువురు అధికారులు,సిబ్బంది అభినందించారు.

వ్యవసాయం, పరిశ్రమలపై అవగాహన

ప్రజాశక్తి -కరప

గురజనాపల్లిలోని జెడ్‌పి ఉన్నత పాఠశాలలో కెరీర్ గైడెన్స్‌లో విద్యార్థులకు 'వ్యవసాయం, అనుబంధ పరిశ్రమలపై హెచ్ఎం ఎ.సాయి మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కలిగించారు. కెరీర్ గైడెన్స్ ఆఫీసర్ ఐ.ప్రసాదరావు అగ్రికల్చర్, హార్టికల్చర్, సెరికల్చర్, ఆక్వా కల్చర్ వంటి శాఖల్లో సైంటిస్ట్ ఉద్యోగాలు, అనేక ఆఫీసర్ ఉద్యోగాలు ఉన్నాయని తెలిపారు. బాచిలర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ చదవడం ద్వారా పశువుల డాక్టర్ ఉద్యోగాలు పొంది, గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు లాభసాటిగా పాడిపరిశ్రమ అభివద్ధి పరుచుటలో కీలక పాత్ర పోషించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివి.రమణమూర్తి, టి.వేణుగోపాల్, వి.శోభాకర్ పాల్గొన్నారు.

ఘనంగా ఫిజియోథెరపీ దినోత్సవం

ఫిజియోథెరపీ దినోత్సవాన్ని శుక్రవారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సిఎస్ ఆర్ఎంఒ డాక్టర్ పుష్కరరావు, జిజిహెచ్ ఫిజియో థెరపీ విభాగాధిపతి డాక్టర్ ఎల్.సాయినాథరావు ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. సంధ్య, రాఘవ కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టర్ సూర్యప్రకాష్, డాక్టర్ ఎన్.నాగరాజు, రాంబాబు, డాక్టర్ సిహెచ్.సునంద, డాక్టర్ గీతా సాయి పాల్గొన్నారు. సంధ్య ఫిజియోథెరపీ కాలేజీలో అపోలో హాస్పిటల్ ఆర్థోపెడిక్ చీఫ్ చటర్జీ, జనరల్ హాస్పిటల్ ఫిజియోథెరపీ హెచ్ఒడి డాక్టర్ సాయినాధ్, అపోలో హాస్పటల్ ఫిజియోథెరపిస్ట్ సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. **జగ్గంపేట** ఎఎంటి ఫిజియోథెరపీ క్లినిక్ వైద్యులు డాక్టర్ శ్రీరామ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

కాకినాడలో ఫిజియోథెరపీ సదస్సు

కౌలు రైతులకు బ్యాంకుల రుణ సదుపాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

కౌలు రైతులందరూ బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం పొందవచ్చని వ్యవసాయ శాఖ ఎడిఎ నల్లి దైవ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులందరూ పంటలకు ఆశించే తెగుళ్ల నివారణపై అవగాహన పెంచుకోవాలన్నారు. సలహా మండలి అధ్యక్షుడు ఇనుకొండ విష్ణు మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా తాను పండించే పంట నమోదు చేయించుకోవాలన్నారు. రసాయన ఎరువుల బదులు జీవన ఎరువులు వినియోగించాలన్నారు. పశు వైద్యాధికారి డాక్టర్ మస్తాంబి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో పశువులను ఆశించే వ్యాధులపై, వాటి నివారణ పై అవగాహన కల్పించారు. సమీకత దాణా గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కె.సంజయ్‌కుమార్, మండల వ్యవసాయ విస్తరణాధికారి ఎన్.ప్రసాద్, సలహా మండల సభ్యులు, వ్యవసాయ, ఉద్యాన సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఆదిత్యలో గెస్ట్ లెక్చర్

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ఇఇఇ విభాగం ఆధ్వర్యంలో అతిథి ఉపన్యాసం నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి విజయవాడ ఇబ్రహీంపట్నంకు చెందిన ఇఇ ఎన్.శివప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాలేజీలో పవర్ సిస్టమ్స్ ఆఫ్ 210 మెగా వాట్స్, థర్మల్ పవర్ ప్లాంట్, ప్రొటెక్షన్ అనే అంశాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు వ్యక్త పరిచిన పలు సందేహాలకు సోదాహరణంగా సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి, విభాగాధిపతి డాక్టర్ వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

30 నుంచి ఆరోగ్య సురక్ష శిబిరాలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ఈ నెల 30 నుంచి అక్టోబర్ 28వ తేదీ వరకు మండల పరిధిలో ప్రత్యేక ఆరోగ్య సురక్ష శిబిరాలను నిర్వహిస్తున్నట్టు ఎంపిడిఒ డి.శ్రీలలిత తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల పరిధిలోని అన్ని ప్రభుత్వాసుపత్రులు, పిహెచ్‌సిలు, సబ్ సెంటర్ల పరిధిలో వైద్య సిబ్బందికి ఆరోగ్య శిబిరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ మాట్లాడుతూ 'జగనన్న ఆరోగ్య సురక్ష'లో భాగంగా సుమారు నెల రోజులు పాటు వైద్యులు, మండల స్థాయి అధికారుల బందాలు నిర్ధారించిన సచివాలయాల పరిధిలో ఆరోగ్య సురక్ష శిబిరాలను సందర్శిస్తారన్నారు. దానికి ముందుగా ఈ నెల15 నుంచి ఎఎన్ఎంలు వాలంటీర్ల ద్వారా వారి పరిధిలోని హౌస్ హోల్డ్స్ నుంచి ఆరోగ్య అవసరాలను గుర్తించేందుకు సర్వేను నిర్వహిస్తారన్నారు. తదుపరి ఆరోగ్య శిబిరాలు జరిగే రోజు ప్రజలు వైద్యులతో సంప్రదింపులు జరిపి అవసరమైన మందులు, తదుపరి చికిత్స అవసరాలపై సూచనలు పొందుతారన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ శ్రీలలిత

అర్హులందరికీ పింఛన్లు

ప్రజాశక్తి-పెదపూడి

ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం అర్హులందరికీ పింఛన్లు పంపిణీ చేస్తోందని వైసిపి రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు అన్నారు. సంపర గ్రామంలో నూతనంగా మంజూరైన సామాజిక పంఛన్లు పంపిణీ శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామ సచివాలయం. గ్రామవలంటీర్ల వ్యవస్థ అమలు చేస్తున్నారన్నారు. సర్పంచ్ అద్దంకి మాచరమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రామచంద్రమూర్తి, ఉప సర్పంచ్ అద్దంకి సత్యవేణి, అద్దంకి భద్రం, అద్దంకి బాబులు పాల్గొన్నారు.

తపాలా శాఖ సేవలపై నేడు సదస్సు

ప్రజాశక్తి - తాళ్లరేవు

తపాల శాఖ ప్రజలకు అందించే పలు సేవలపై తాళ్లరేవు అంబేద్కర్ భవనంలో శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అవగాహన సదస్సు నిర్వహించ నున్నట్లు కాకినాడ పోస్టల్ ఇన్స్పెక్టర్ ఎస్.ప్రకాష్ రావు తెలిపారు. తపాల శాఖ ద్వారా పలు సేవింగ్స్ పథకాలు, ఇతర స్కీమ్స్‌పై వినియోగదారులకు ఉపయోగపడే సేవలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట తాళ్ళరేవు పోస్ట్ ఆఫీసర్ కష్ణంరాజు తదితరులు ఉన్నారు.

యుపి ఘటనపై న్యాయవాదుల ఆందోళన

ప్రజాశక్తి-పిఠాపురం

యుపిలో న్యాయవాదులపై పోలీసుల లాఠీఛార్జ్‌ను ఖండిస్తూ శుక్రవారం న్యాయవాదులు కోర్టు వద్ద నిరసన తెలిపారు. పిఠాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.రాజారావు, ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుదిమెళ్ళ శ్రీభాస్కరాచార్యులు మాట్లాడారు. పోలీసుల లాఠీచార్జిలో అనేక మంది న్యాయవాదులు తీవ్రంగా గాయపడ్డారన్నారు. శాంతియుతంగా నిరసన తెలిపిన న్యాయవాదులపై పోలీసులు పాశవికంగా లాఠిఛార్జి చేయడాన్ని ఖండించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఆర్‌వి.రమణరావు, బిఎ.ఈశ్వర్ బాబు, దల్లి శ్రీనివాసు, కొంగు నూకరాజు, రమేష్, ఎస్‌కె.అబ్రిష, బి.రామకృష్ణ పాల్గొన్నారు.

టిడిపి మహాశక్తి మేనిఫెస్టో కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-గండేపల్లి

యల్లమిల్లిలో టిడిపి మండల అధ్యక్షుడు పోతుల మోహన్‌రావు ఆధ్వర్యంలో మహాశక్తి చైతన్య రథయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహాశక్తి కమిటీ ఎస్‌విఎస్ అప్పలరాజు, పాలూరి బోసు బాబు, కంచుమర్తి రాఘవ, దాపర్తి సీతారామయ్య మహిళలతో కలిసి మహాశక్తి మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోహన్‌రావు మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గం అభివద్ధి చెందాలంటే జ్యోతుల నెహ్రూను ఎంఎల్ఎగా గెలిపించుకోవాలని చెప్పారు. రాష్ట్రం అభివద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలినాటి ధర్మానందకుమారి, ఎల్లాటి అమ్మాజీ, రాపాక లక్ష్మి, తిప్పన సత్యవతి, గుండుపల్లి సుజాత, గొల్లవిల్లి శ్రీదేవి, గెద్దాడ సత్యవేణి, చెక్క మరియా, గొల్లవిల్లి వరలక్ష్మి, యల్లమిల్లి సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ, మద్దిపూడి వీర్రాజు, పెనుమర్తి భాస్కరరావు, మాదిరెడ్డి కృష్ణ, దేవిశెట్టి బాబ్జి, ఆకుమర్తి సూర్యకుమారి పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

ఆరోగ్య సురక్షపై సమీక్ష

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఈ నెల 30వ తేదీనుంచి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై శుక్రవారం ఎంపిపి రాయుడు సునీత, పిహెచ్‌సి వైద్యులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ ఎం.అనుపమ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ నుంచి వాలంటీర్లు ఇంటింటి సర్వే నిర్వహించి ఆరోగ్య సర్వే చేపడతారన్నారు. వైద్యులు జయబార్గవి, శ్రీనివాస్, కుమార్, షర్మిల ఉన్నారు.



కార్టూ'నిజం'

మన జీవితాలతో..
ఆడుకుంటోంది సరిపోలేదా..?

కాలుష్య కారక పరిశ్రమల రద్దుకు ఉద్యమించాలి

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలను నిలిపివేయాలని అరుణోదయ సాంస్కతిక సమాఖ్య జాతీయ చైర్‌పర్సన్ విమలక్క డిమాండ్ చేశారు. ఎపి రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో కొత్తపల్లి, ముప్పారపు అచ్చియమ్మ కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన సభలో ఆమె మాట్లాడారు. కొత్తపల్లి, తొండంగి మండలాల్లో సస్యశ్యామలమైన తీర ప్రాంత భూముల్లో కాలుష్యం వెదజల్లే దివీస్, బల్క్ డ్రగ్ పార్కు వంటి కాలుష్యకారక పరిశ్రమలు తీసుకొచ్చి ప్రజలను నిరాశ్రయులను చేస్తున్నారన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు తీరప్రాంత ప్రజలను నిలువునా దగా చేస్తున్నారని, ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయించి భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పారు. ప్రజలు తమ ప్రాంతాన్ని, వ్యవసాయాన్ని, మత్స్య సంపదను, వాతావరణాన్ని, ఆరోగ్యాలను కాపాడుకోవడం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఎపిఆర్‌సిఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ పర్యావరణాన్ని విధ్వంసం చేసి, ప్రజలను నాశనం చేసే కాలుష్య కారక పరిశ్రమలు తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ సభలో వల్లూరి రాజబాబు, కొండ దుర్గారావు, కొంచె అంజి బాబు, కె.సతీష్, శ్రీకాంత్, వీరభద్రరావు, మడికి సత్యం పాల్గొన్నారు.

అక్షరాస్యత ద్వారానే సమాజ ప్రగతి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ప్రతి ఇంటిలో ప్రతి ఒక్కరూ అక్షరాస్యత సాధించడం ద్వారా సమాజ ప్రగతి సాధ్య పడుతుందని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం హెచ్ఎం ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు, నేటి చదువరి రేపటి నాయకుడు అంటూ నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ సిఎచ్.శ్రీనివాసరావు, టీచర్లు వి.రాజు, జి.గోవిందు, కె.అరుణ, ఎవ్‌వి.కుమారి, డివిఆర్ఎన్.వల్లి, కె.శ్రీనివాస్, పి.బ్రహ్మానందం శైలజ, లక్ష్మి పాల్గొన్నారు.

యర్రంపాలెంలో మేరా మట్టి..

ప్రజాశక్తి-గండేపల్లి

ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీలోని ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యాన యర్రంపాలెంలో మేరీ మట్టి మేరీ దేశ్ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని రక్షించడానికి తమ వంతు బాధ్యత వహించాలని ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి విద్యార్థులకు సూచించారు. పంచాయతీ సర్పంచ్ ఇజ్జన చిన్నారి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు రహదారికి ఇరువైపులా నేరేడు, జామ, ఇతర రకాల మొక్కలను పెద్దాపురంలోని నర్సరీ నుంచి తీసుకుని యర్రంపాలెంలో నాటారు.

నేరాలు ఘోరాలు

హత్య కేసులో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి-అమలాపురం

ఈదరపల్లికి చెందిన పోలిశెట్టి రామకృష్ణ కిషోర్ హత్య కేసులో ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ఎస్పి శ్రీధర్ శుక్రవారం వివరాలు వెల్లడించారు. ఈదరపల్లి శృంగం కాలువ గట్టు వద్ద ఈనెల 1న రామకృష్ణ కిషోర్‌ను కొందరు హత్య చేశారన్నారు. ఈదరపల్లికి చెందిన బళ్ల సతీష్, అల్లవరం మండలం గూడాల గ్రామానికి చెందిన తాటికాయల శేష సుధీర్, కొప్పుల మణికంఠ, అడబాల వీరబాబు, అయినవిల్లి మండలం తొత్తరమూడికి చెందిన కోమరి లోవ శివకళ్యాణ్‌లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి ఒక కారు, రెండు బైకులు, ఇనప రాడ్డు, నరేట్ కర్రలు, మొబైల్ ఫోను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎఎస్పి ఖాదర్‌బాషా, అమలాపురం డిఎస్‌పి ఎం.అంబికాప్రసాద్, అమలాపురం పట్టణ సిఐ డి.దుర్గాశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

40 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ప్రత్తిపాడు ఎస్ఇబి అధికారులు వివిధ మండలాల్లో శుక్రవారం నిర్వహించిన దాడుల్లో 40 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. 400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి ఇద్దరిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఇబి సిఐ పి.అశోక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం శివారు పంట కాలువ పక్కన పొదల్లో ఉంచిన 400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి 30 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులో రాజ్ శివ అనే వ్యక్తిపై కేసు నమోదు చేశామన్నారు. ఏలేశ్వరం మండలం లింగవరం కాలనీలో 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని గారా వెంకటేశ్వర్లు అనే వ్యక్తిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ నాగార్జున, కానిస్టేబుల్స్ రాంబాబు, వెంకటేశ్వరరావు, దొరబాబు, రాజు, సలాంఖాన్, జ్యోతి ఉన్నారు.

గాయపడిన యువకుని మృతి

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

నాలుగు రోజుల క్రితం రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో చికిత్స పొందుతూ శుక్రవారం ఒక యువకుడు మరణించాడు. వివరాలు ఇవి.. గత మంగళవారం రాత్రి కొత్తపల్లికి చెందిన ఇద్దరు యువకులు రవీంద్రపురం సమీపంలో ద్విచక్ర వాహనం పక్కన నిలుపుదల చేసి దుకాణం వద్దకి వెళ్తే లోపు, ఉప్పాడ నుండి అతివేగంగా ముత్యాల నాగశంకర్ బైక్‌పై వచ్చి ఇద్దరు యువకులను ఢీ కొట్టాడు. దీంతో ఇద్దరు యువకుల్లో ఒకరికి ప్రమాదం తప్పింది. మరొక యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. వేగంగా వచ్చిన యువకునికి కూడా గాయాలయ్యాయి. దీంతో ఇద్దరిని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. నాలుగు రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తీవ్రగాయాలైన దుల్లాపుకు మధుసూదన్ రావు (29) చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం మరణించినట్లు బంధువులు తెలిపారు. మృత దేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు. స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. కొత్తపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆటో ఢీకొని వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-రౌతులపూడి

మండలంలోని బిలవాక సమీపంలో లారీ, ఆటో ఢీకొన్న ప్రమాదంలో ఒక వ్యక్తికి గాయాలయ్యాయి. వివరాలు ఇవి.. రౌతులపూడి నుంచి తేటగుంట వైపుగా వెళుతున్న లారీ రౌతులపూడి వైపుగా వస్తున్న ఆటో ను ఢీకొన్న ప్రమాదంలో ఎస్.అగ్రహారం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పెద్ద వెంకటేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వైద్య సేవల నిమిత్తం తుని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని రౌతులపూడి పోలీసులు తెలిపారు.

ఎర్రవరం రహదారిలో తృటిలో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఏలేశ్వరం ఎర్రవరం ప్రధాన రహదారిపై ఎదురెదురుగా వాహనాలు తప్పించే క్రమంలో రోడ్డు పక్కన ఉన్న లారీ ఒరిగింది. ఏలేశ్వరం ఎర్రవరం రోడ్డు ప్రక్కన పైపులైన్ ఏర్పాటు నిమిత్తం తీసిన గోతులు పూర్తిగా పూడ్చిపోకపోవడంతో ఇటువంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏలేరు ప్రాజెక్టు నుంచి నీరు తరలించే నిమిత్తం ఏర్పాటు చేస్తున్న పైపులైను ప్రభుత్వం కాకినాడ కు ఓ కంపెనీకి అప్పగించింది. భారీ యంత్రాలతో రోడ్డు పక్కన తవ్వి పైపులైను ఏర్పాటు చేస్తున్నారు. తిరిగి ఆ గోతిని తూతూ మంత్రంగా మట్టితో కప్పడంతో వాహనాలు దిగబడిపోవడం, తిరగబడటం వంటి సమస్యలు వస్తున్నా ఆర్అండ్‌బి అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పూర్తి పర్యవేక్షణలో పైప్ లైన్ నిర్మాణాలు చేపట్టాలని ప్రధాన రహదారి కావడంతో మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని అని పలువురు కోరుతున్నారు.

భీమేశ్వరాలయంలో రైల్వే బోర్డు డైరెక్టర్

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట పంచారామక్షేత్రం భీమేశ్వరాలయాన్ని శుక్రవారం న్యూఢిల్లీ రైల్వే బోర్డు ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేష్ పాఠక్ కుటుంబ సందర్శించి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ క్రమంలో ఆలయ ఇఒ డి.నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో అర్చకులు వేద మంత్రాలతో స్వాగతం పలికారు. తొలుత స్వామివారికి పూజలు చేపట్టి, తదుపరి నంది మండపంలో వేద ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ డి.నాగమల్లేశ్వరరావు, రైల్వే స్టేషన్ మేనేజర్ రమేష్ పాల్గొన్నారు.

ద్రాక్షారామ ఆరోగ్య కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-రామచంద్రపురం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం.దుర్గారావు దొర ద్రాక్షారామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు, ఇతర ఎన్‌సిడి (గర్భిణులు) అందుతున్న వైద్య సేవలను, లెబరేటరీ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాల అమలు వివిధ జాతీయ కార్యక్రమాల అమలు జరుగుతున్న తీరును పరిశీలించారు. వచ్చే నెలలో నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష సంబంధించిన ఏర్పాట్లు చేసే వ్యాధి గ్రామస్తుల గుర్తింపు వారిని ప్రత్యేక వైద్యశిబిరాలకు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంతి, సందీప్ నాయుడు ఎంపిహెచ్ఒ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు



హోమ్ మంత్రిని అభినందిస్తున్న ఎంఎల్‌ఎ

ఘనంగా హోమ్ మంత్రి పుట్టినరోజు

ప్రజాశక్తి-యానాం

పుదుచ్చేరి హోంశాఖ మంత్రి ఎ.నమశ్శివాయం పుట్టినరోజు వేడుకలను శుక్రవారం పుదుచ్చేరిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ మంత్రి నమశ్శివాయంను ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. యానాం అంబేద్కర్ సర్కిల్లో బీజేపీ యానాం అధ్యక్షుడు కనకాల రాజు, గొల్లపల్లి అభిమానులు ఆధ్వర్యంలో ఆయన పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వద్దులకు, మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

ఘనంగా పందిరి రాట ముహూర్తం

ప్రజాశక్తి-యానాం

గణపతి నవరాత్రుల పురస్కరించుకుని యానాం కనకాలపేట రామాలయం సెంటర్లో ఈనెల 18న శ్రీ వరసిద్ధి వినాయక 15వ వార్షికోత్సవంను నిర్వహించనున్నారు. ఈ మేరకు శుక్రవారం కోన నాగేశ్వరరావు పందిరిరాట ముహూర్తం నిర్వహించారు. తొలిత వేదపండితులు పూజలు నిర్వహించారు. కమిటీ ప్రెసిడెంట్ కవల బాబులు, కమిటీ ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు తాగునీటికి అంతరాయం

ప్రజాశక్తి-యానాం

ప్రజా పనుల శాఖకు సంబంధించి టౌన్ వాటర్ వర్క్స్‌లో నిర్వహణ పనులు జరుగుతున్న నేపథ్యంలో శనివారం తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందనిఅసిస్టెంట్ ఇంజనీరు కాళ్ళ నాగరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మెట్టకూరు, గోపాల్ నగర్, అంబేద్కర్ నగర్, కురసం పేట గ్రామాలకు మంచినీటి సరఫరా నిలిపివేస్తామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-యానాం

కాకినాడలోని మాధవపట్నం వద్ద ఉన్న 132 కెవి విద్యుత్ టవర్ మార్చుతున్న నేపథ్యంలో శనివారం యానాంలో అన్ని ప్రాంతాలకు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరు లంక కష్ణారావు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

ప్రజాశక్తి-అమలాపురం

పోలీసుల అదుపులోకి దొంగల ముఠా

రాష్ట్రవ్యాప్తంగా చోరీలకు పాల్పడుతున్న దొంగల ముఠాను అరెస్టు చేసినట్లు ఎస్పి శ్రీధర్ తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. రావులపాలెం సిఐ రజనీ కుమార్, అత్రేయపురం ఎస్ఐ,.కిరణ్ కుమార్ ఈ నెల 7న బొబ్బర్లంక కాటన్ బ్యారేజ్ వద్ద వాహన తనిఖీల్లో భాగంగా ఒక కారుని అందులో అనుమానాస్పదంగా ఉన్న నలుగురిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. షేక్ అజీజ్, యడ్ల ఉషా సూర్య వెంకట రాకేశ్, కాండ్రేగుల శ్రావణ్ కృష్ణ, ముసినాడ గౌరీ మల్లేశ్వరిలో మెదటి ముగ్గురు గతంలో నేరాలు చేసి జైలుకు వెళ్లారన్నారు. తాళం వేసి ఉన్న ఇళ్లను టార్గెట్‌గా చేసుకుని కోనసీమ, కాకినాడ, అనకాపల్లి, విశాఖ, విజయనగరం జిల్లాల్లో మొత్తం 14 నేరాలు చేశారని ఎస్పి తెలిపారు. ఈ ముఠా నుంచి రెండు కార్లు, 542 గ్రాముల బంగారం, 5.5 కేజీల వెండి స్వాధీనం చేసుకున్నామని మొత్తం వీటి విలువ దాదాపు రూ.35 లక్షల వరకు ఉండవచ్చని తెలిపారు. వీరిని అమలాపురం కోర్టుకు రిమాండ్‌కు తరలిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎఎస్పి ఖాదర్ బాషా, డిఎస్పి ఎం.అంబికా ప్రసాద్, సిఐలు రజనీ కుమార్, డి.దుర్గాశేఖర్‌రెడ్డి, ఎస్ఐ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

పెళ్లి వారింటిలో భారీ చోరీ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ఇంటిని పరిశీలిస్తున్న పోలీసులు

వేట్లపాలెంలోని ఒక పెళ్లి ఇంట్లో గురువారం రాత్రి భారీ చోరీ చోటు చేసుకుంది. సుమారు రూ.30 లక్షల విలువైన బంగారం, నగదు అపహరణకు గురైంది. ఆర్‌టిసి బస్టాండ్ రోడ్డులోని కొత్తూరు ప్రాంతానికి చెందిన బిక్కిన వీర వెంకట సత్యనారాయణ ఇంటిలో ఈ చోరీ జరిగింది. బాధితులు వీర వెంకట సత్యనారాయణ కుమారునికి గురువారం రాత్రి చోడవరం బైపాస్ రోడ్డులోని విజయ ఫంక్షన్ హాల్లో వివాహం జరుగుతుండగా కుటుంబికులు, బంధువులు ఆ వివాహ కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నారు. వారు శుక్రవారం ఉదయం 6:30 గంటల ప్రాంతంలో ఇంటికి చేరుకోగా వంటగది కిటికీ తలుపులు తెరిచి ఉండడంతో ఇంటిలోనికి వెళ్లి పరిశీలించారు. బీరువాలో పెండ్లికొచ్చిన తమ కుటుంబికులు, బంధువులకు సంబంధించి పలువురి బంగారు ఆభరణాలు సుమారు 35 తులాలు లాకర్లో భద్రపరిచామని, పెళ్లి ఖర్చుల నిమిత్తం రూ.6 లక్షల నగదు ఉంచగా అవన్నీ చోరీ అయినట్లు బాదితుడు వీర వెంకట సత్యనారాయణ తెలిపారు. సిఐ కె.దుర్గాప్రసాద్ చోరీ జరిగిన గృహాన్ని పరిశీలించిగా, క్లూస్ టీం బందం వేలిముద్రలు, ఆధారాలు సేకరించారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కాకినాడ

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

అగ్నిప్రమాదాలు, ప్రకతి వైపరీత్యాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆ శాఖ అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్థానిక సాలిపేట అగ్నిమాపక కేంద్రాన్ని వాకలపూడి విద్యాంజలి పబ్లిక్ స్కూలుకు చెందిన విద్యార్థులు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా కేంద్రం అధికారి, అడిషనల్ జిల్లా అగ్నిమాపక అధికారి వి.సుబ్బారావు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ప్రకతి వైపరీత్యాలు, అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, అగ్నిమాపక సిబ్బంది విధి నిర్వహణ, తదితర అంశాలపై సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారులు వైవిఎస్.సత్యనారాయణ, ఆర్.భాస్కరరావు, ఎం.చక్రపాణి పాల్గొన్నారు.

పచ్చదనంతోనే జీవవైవిధ్య పరిరక్షణ

పెద్దాపురం : పచ్చదనం ద్వారానే జీవవైవిధ్యం సాధ్యమవుతుందని వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కంటే వీరరాఘవరావు అన్నారు. శుక్రవారం వడ్లమూరులో వసుధకు వందనం కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం ద్వారా పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో 100 కొబ్బరి మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం తీర్చిదిద్దాలన్నారు. టెక్నికల్ అసిస్టెంట్ సుధీర్, శ్రీను, మురళి, వాయిలేటి చిన్నారావు, ఉండమట్ల గంగాధర్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకర పంటలు

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రకతి వ్యవసాయం ద్వారా ఆరోగ్యకరమైన పంటలు పండించవచ్చని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. శుక్రవారం జి.రాగంపేట సచివాలయం వద్ద నిర్వహించిన ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. అనంతరం రైతులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి గవరసాన సూరిబాబు ఎంపిపి సత్యవతి, వైస్ ఎంపిపి ఎర్యాల రాజా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బండారు వీరబాబు, బంగారు కృష్ణ, కాలి అనురాధ, వైఎం.గణేశ్వరరావు, సిహెచ్‌వివి.గంగరాజు, బర్రే రామగోవింద్, త్రినాథ్, రాజు పాల్గొన్నారు.

'యువగళాని'కి ఘనస్వాగతం పలకాలి

ప్రజాశక్తి-అమలాపురం

సమావేశంలో మాట్లాడుతున్న ఆనందరావు

టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాలని అమలాపురం అసెంబ్లీ ఇంచార్జ్, మాజీ ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అల్లవరం మండలం టిడిపి కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు దెందుకూరి సత్యనారాయణరాజు అధ్యక్షతన శుక్రవారం సమావేశం జరిగింది. ఆనందరావు పాల్గొని మాట్లాడుతూ యువగళం పాదయాత్ర ఈ నెల 10న మధ్యాహ్నం 2 గంటలకు పాశర్లపూడి బ్రిడ్జి వద్ద అవతలి వైపు ప్రారంభమై వంతెన మీదుగా అమలాపురం ప్రవేశిస్తుం దన్నారు. ఈ సందర్భంలో లోకేష్‌కి ఘన స్వాగతం పలకాలని కోరారు. జిల్లాలోని పార్టీ రాష్ట్ర, జిల్లా, నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, సెక్రటరీలు, క్లస్టర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, బూత్ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు నారా లోకేష్ కి స్వాగతం పలికేందుకు భారీగా తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో సమన్వయ కమిటీ నాయకులు వేగిరాజు వెంకటరాజు, గోసంగి స్టాలిన్ బాబు, చింతా శ్రీనివాస్, కడలి వెంకటేశ్వరరావు, అడపా కృష్ణ, మండల సెక్రెటరీ కొపనాతి తాతాజీ, ఆకుల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాధికారుల సూచనలతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

మాట్లాడుతున్న వ్యవసాయ సలహా మండలిజిల్లా ఛైర్మన్

సాగులో వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటించి సాగు చేస్తే అధిక దిగుబడులు పొందవచ్చని వ్యవసాయ సలహా మండలి జిల్లా ఛైర్మన్ మోటూరి సాయి అన్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ సలహా మండలి మండల ఛైర్మన్ మానే శ్రీను అధ్యక్షతన రైతులతో సమావేశం నిర్వహించారు. సాగులో తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులను వ్యవసాయ శాఖ ఎడిఎ, ఎంఎ షంసి వివరించారు. డ్రైన్స్,ఇరిగేషన్ తోపాటు సంబంధిత అధికారులు తరచూ వ్యవసాయ సలహా మండలి సమావేశానికి గైర్హాజరవుతున్నారని ఇకపై విధిగా వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులంతా సమావేశానికి హాజరయ్యేటట్టు చూడాలని రైతులు కోరారు. సమావేశంలో రైతు నాయకులు మారిశెట్టి పుండరీకాక్షుడు,ఆకుల వెంకట సత్యనారాయణ, రుద్రరాజు వెంకట సత్యనారాయణ రాజు,మండల వ్యవసాయ అధికారి జి.కుమార్ బాబు,ఏరువాక సైంటిస్ట్ ప్రదీప్,హెచ్ఒ,కె.చందన తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతూ పంట నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-అంబాజీపేట

పాల్గొన్న ఎడిఎ, ఎంపిపి తదితరులు

ప్రతి రైతు ఖరీఫ్ పంటతో పాటు ఉద్యాన పంటలు సాగు చేసే వారందరూ పంట నమోదు చేయించుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్‌జెవి.రా మ్మోహనరావు పిలుపునిచ్చారు. అంబాజీపేట వ్యవసాయ శాఖ కార్యాలయం నందు సలహా మండలి ఛైర్మన్ ఎంఎం.శెట్టి అధ్యక్షతన శుక్రవారం మండల సలహా మండలి సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆర్‌బికెల్లో ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని వాటిని సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎఒ సిహెచ్‌డి.విజయకుమార్, ఎఇఒ దుర్గారావు, మరియు సలహా మండలి సభ్యులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE 5th ADDL. JUNIOR CIVIL JUDGE, KAKINADA
O.S.No.1110 / 2022

Between:
Gonchala Ramamani ...Plaintiff
and
Bharatala Kannayya and another ...Defendants

To: D1: Bharatala Kannayya, S/o. known to the Plaintiff, age 45 years, Private employee, H.No.10-666, Dangupuntha, Ramanayyapeta, Kakinada

D2: Bharatala Jyothi, W/o. Kannayya, House wife, age 38 years, Private employee, H.No.10-666, Dangupuntha, Ramanayyapeta, Kakinada

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.15-09-2023 తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించ బడును. (కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

V. జగన్నాథస్వామి, అడ్వకేట్
కాకినాడ, సెల్: 9848679133

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S.No.513/2020

Between:
M/s.Syndicate Bank, Since merged with canara Bank, Rep by Manager, Main Branch Innispeta, Rajahmundry ...Plaintiff
And
M/s.Vijaya lakshmi Auto Car, rep by its proprietor, Challa Koteswara Rao @ Koti, S/o.Suribabu, Hindu, Aged 41 Yrs, Business, D.No.3-975, Rama krishna Nagar, Hukumpeta, Rajamahendravaram Rural, E.G.District. ...Defendant

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది.11-9-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

జి.ఎస్.ఎస్.మురళీమోహన్
రాజమండ్రి జి.వి.రామలక్ష్మి, అడ్వకేట్స్
తేది. 1.9.2023 రాజమండ్రి.

NAME CHANGE

I, Smt. Golla Asha Rani, W/o. Golla Ashirvadh, aged 42 years, R/o. D.No. 59-5-17, P&T Colony, Vidya nagar, Rajamahendravaram Urban, E.G.Dist., A.P., have changed My Name from **PULUSUGANTI ASHA RANI** (Old Name) to **GOLLA ASHA RANI** (New Name). Hence after all my documents and correspondence will be continue with my New Name **GOLLA ASHA RANI.**

NAME CHANGE

Dr. B.R.Ambedkar Konaseema District, Ambajipeta Mandal, Isukapudi, Turakala Doddi, Door No.1-100/2 of Vithanala Srinivasarao S/o my father' name in my Passport was mistakenly given as Vithanala Venkatarao instead of Vithanala Chinna Narasanna in my Passport. My father's real name is Vithanala Venkatarao. From now on we will name will be called be known by the Address.

VITHANALA SRINIVASARAO
S/o Venkatarao
Isukapudi
Ambajipeta Mandal
Cell: 9121752623

ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది

నేను, కుదప వీర వెంకట సుబ్రహ్మణ్య శివ సీతారామయ్య, తండ్రి: శ్రీరామచంద్రమూర్తి, కుదపవారి వీధి, పంచాయతీ వద్ద, ఉండ్రాజవరం, ఉండ్రాజవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఆం.ప్ర., అను నా పేరున ఉన్న పాస్‌పోర్టు నం. **A2866284** రు గలది ఒరిజినల్ జిరాక్స్ తీయించుటకు షాపుకు వెళుతుండగా పోయినది. దొరికినవారు పై అడ్రస్‌లోని సెల్: **9177951234** కు తెలియజేయగలరు.

కుదప వీర వెంకట సుబ్రహ్మణ్య శివ సీతారామయ్య
తండ్రి: శ్రీరామచంద్రమూర్తి
కుదపవారి వీధి, పంచాయతీ వద్ద
ఉండ్రాజవరం-534216
ఉండ్రాజవరం మండలం,
తూర్పుగోదావరి జిల్లా, ఆం.ప్ర.

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A.82/2019, I.A.83/2019, F.D.I.A.884/2019, FDP.18/2019 in O.S.496/2009

Between:
Kurupudi Savithri (Died)
Kurupudi (Kudupudi) Srinu ...Petitioner/Lr of Deceased Petitioner/Plaintiff
And
Kurupudi Venkatarao (Died)
Kurupudi Ramana and Others ...Respondents/Defendants

R8.Bokka Durga, D/o.Late Venkata rao, W/o.Rambabu, Hindu, Aged 40 Yrs, R/o.Samba Murthy Nagar, Near Ramalayam, Kakinda.

పై నెంబరు పిటీషన్‌లో 8వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్య పూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున ది.27-9-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్ మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి పి.నందకిషోర్, అడ్వకేటు
తేది.5.9.2023 రాజమండ్రి.

మహారాజశ్రీ 4వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కమ్ జ్యూడీషియల్ 1st క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు రాజమహేంద్రవరం, తూ.గో.జిల్లా.
O.S.No.174/2021

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దానవాయిపేట, రాజమండ్రి రిప్రజెంటెడ్ బై ఇట్స్ మేనేజర్, S.A.R.C.Wing ...వాది

D1. కుంభ వెంకటేష్, తండ్రి ప్రసాద్, హిందు, వయస్సు 27 సం॥లు, డోర్‌నెం.73-7-5/3రు, సృజన రెసిడెన్సీ, శివాలయం దగ్గర, నారాయణపురం, రాజమహేంద్రవరం.

D2: శ్రీమతి కుంభ పావని, భర్త : వెంకటేష్, హిందు, వయస్సు 25 సం॥లు, డోర్‌నెం.73-7-5/3రు, సృజన రెసిడెన్సీ, శివాలయం దగ్గర, నారాయణపురం, రాజమహేంద్రవరం. ... 1 & 2 ప్రతివాదులు

పై నంబరు దావాలో 1 మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకముగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది.15-09-2023 సం.రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

మద్దూరి సాయి భాస్కర్ శంకర్
రాజమహేంద్రవరం అడ్వకేట్
ది.07-9-2023 రాజమహేంద్రవరం

ప్రకటన

నా క్లయింట్లు కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ సిటీ, ఎస్.అచ్యుతాపురం, మధురానగర్, గాంధీనగర్, డో.నెం.2-71/1రు కారురుస్తులు కొల్లాబత్తుల సమాధానం గారి కుమారుడు **కొల్లాబత్తుల విజయ కుమార్** మరియు వీరి భార్యన్నూ, గోడి సాలామాన్ రాజు గారి కుమార్తెన్నూ అయిన **గోడి (కొల్లాబత్తుల) సోని** గార్లు నాకు యిచ్చిన సంజాయిషీపై యావన్మంది లోకులకు తెలియజేయునది ఏమనగా,

నా క్లయింట్లు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ది.12-12-2012 ద.నెం.**5395/2012** (SRO సామర్లకోట) Possessory Sale Agreement-cum-GPA హోల్డరు అయిన **కందా శ్రీనివాసరావు** గారి తరపున కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం గ్రామం కాపురస్తులు బెజవాడ చంద్రరావు గారి కుమారుడు **బెజవాడ సీతారామస్వామి** గారి వద్ద నా క్లయింట్లు కొనుగోలు చేయుటకు ఒప్పందం కుదుర్చుకొని యున్నారు.

కావున యావన్మంది లోకులకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్లు కొనుగోలు చేయు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి గురించి ఎవ్వరికైన, ఏ విధమైన క్లెయిములు, ఆక్షేపణలు, హక్కులు ఉన్నయెడల ఈ దిగువ అడ్రసుకు లిఖితపూర్వకముగా తగిన ఆధారములతో వారం రోజులలోపు తెలియ పరచుటకు కోరడమైనది. అట్లు వారం రోజులలోపు ఏ విధమైన ఆక్షేపణలు రానియెడల, షెడ్యూలు దాఖలా ఆస్తిని నిర్వివాద, నిష్పేచీ ఆస్తిగా భావించి నా క్లయింట్లు క్రయ దస్తావేజును పొందెదరు. తదుపరి వచ్చు ఏ విధమైన క్లెయిములు నా క్లయింటును బైండు చేయజాలవు.

షెడ్యూలు: పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సామర్లకోట సబు రిజిస్ట్రారులో చేరిన తిమ్మాపురం గ్రామ పంచాయితీకి చెందిన తిమ్మాపురం గ్రామం తాలూకు సర్వే నెం.358రు దాఖలా యం.0.45ట్లులో యం.0.25ట్లు లేక 1210 చ॥గ॥లు లేక 1011.68 చ॥మీ॥లు ఖాళీ నివేశన స్థలమునకు హద్దుల వివరం:
తూర్పు: ఉంగరాల వీరవెంకట సత్యనారాయణమ్మ గారి భూమి, **పడమర:** పంట కాలువ, **ఉత్తరం:** లే-అవుట్ స్థలం కొంతమేర, రోడ్డు కొంతమేర, **దక్షిణం:** లే-అవుట్ స్థలం కొంతమేర, రోడ్డు కొంతమేర
సదరు హద్దుల మధ్యస్తమైన 1210 చ॥గ॥లు ఖాళీ నివేశన స్థలము యావత్తు యీజిమెంటు హక్కులు అందలి సర్వం సహా.

K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు), అడ్వకేట్,
డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

ప్రకటన

నా క్లయింట్లు కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ సిటీ, ఎస్.అచ్యుతాపురం, మధురానగర్, గాంధీనగర్, డో.నెం.2-71/1రు కారురుస్తులు కొల్లాబత్తుల సమాధానం గారి కుమారుడు **కొల్లాబత్తుల విజయ కుమార్** మరియు వీరి భార్యన్నూ, గోడి సాలామాన్ రాజు గారి కుమార్తెన్నూ అయిన **గోడి (కొల్లాబత్తుల) సోని** గార్లు నాకు యిచ్చిన సంజాయిషీపై యావన్మంది లోకులకు తెలియజేయునది ఏమనగా,

నా క్లయింట్లు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం గ్రామ కాపురస్తులు బెజవాడ అప్పన్నదొర గారి భార్య **బెజవాడ వెంకటరత్నం,** ది.22-08-2022న ద.నెం.**5971/2022**, (SRO సామర్లకోట) ద్వారా కొనుగోలు చేసిన ఆస్తిని నా క్లయింట్లు కొనుగోలు చేయుటకు ఒక ఒప్పందం కుదుర్చుకొని యున్నారు.

కావున యావన్మంది లోకులకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్లు కొనుగోలు చేయు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి గురించి ఎవ్వరికైన, ఏ విధమైన క్లెయిములు, ఆక్షేపణలు, హక్కులు ఉన్నయెడల ఈ దిగువ అడ్రసుకు లిఖితపూర్వకముగా తగిన ఆధారములతో వారం రోజులలోపు తెలియ పరచుటకు కోరడమైనది. అట్లు వారం రోజులలోపు ఏ విధమైన ఆక్షేపణలు రానియెడల, షెడ్యూలు దాఖలా ఆస్తిని నిర్వివాద, నిష్పేచీ ఆస్తిగా భావించి నా క్లయింట్లు క్రయ దస్తావేజును పొందెదరు. తదుపరి వచ్చు ఏ విధమైన క్లెయిములు నా క్లయింటును బైండు చేయజాలవు.

షెడ్యూలు: పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సామర్లకోట సబు రిజిస్ట్రారులో చేరిన తిమ్మాపురం గ్రామ పంచాయితీకి చెందిన తిమ్మాపురం గ్రామం తాలూకు సర్వే నెం.358రు దాఖలా యం.0.45ట్లులో యం.0.25ట్లు లేక 1210 చ॥గ॥లలో 138.87 చ॥గ॥లు స్థలము మరియు సర్వే నెం.358రు తాలూకు యం.1.03 ట్లునూ, సర్వే నెం.355/3, 355/4ర్లులో యం.0.72ట్లున్నూ వెరశి యం.1.75 ట్లు భూమిన్ని, యితర్లు తాలూకు భూములతో కలిపి యిండ్ల స్థలముగా విభజించి లే-అవుట్ చేయించి సదరు లే-అవుట్ ప్లానును ది డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, హైదరాబాద్ వారిచే ఎల్.పి. నెం.28/1998రుగా అప్రూవల్ కాబడిన లే-అవుట్ ప్లాను దాఖలా ప్లాట్లలో **ప్లాటు నెం.47**రుకు పడమరవైపు గల 245 చ॥గ॥లలో 62.79 చ॥గ॥లు వెరశి ఏకప్రతిగా గల **201.66 చ॥గ॥లు** లేక 168.60 చ॥మీ॥లు ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు, కొల్లల వివరం: **తూర్పు:** అ.55 అం.0లు - బంటుపల్లి కన్నారావు గారి వల్ల క్రయం పొందిన స్థలం, **పడమర:** అ.55 అం.0లు - బెజవాడ సీతారామస్వామి గారి వల్ల క్రయం పొందిన స్థలం, **ఉత్తరం:** 33 అ॥లు వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** అ.33 అం.0లు - బెజవాడ సీతారామస్వామి గారి వల్ల క్రయం పొందిన స్థలం. సదరు హద్దుల మధ్యస్తమైన 201.66 చ॥గ॥లు ఖాళీ నివేశన స్థలము యావత్తు యీజిమెంటు హక్కులు అందలి సర్వం సహా.

K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు), అడ్వకేట్,
డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

ప్రకటన

నా క్లయింట్లు కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ సిటీ, ఎస్.అచ్యుతాపురం, మధురానగర్, గాంధీనగర్, డో.నెం.2-71/1రు కారురుస్తులు కొల్లాబత్తుల సమాధానం గారి కుమారుడు **కొల్లాబత్తుల విజయ కుమార్** మరియు వీరి భార్యన్నూ, గోడి సాలామాన్ రాజు గారి కుమార్తెన్నూ అయిన **గోడి (కొల్లాబత్తుల) సోని** గార్లు నాకు యిచ్చిన సంజాయిషీపై యావన్మంది లోకులకు తెలియజేయునది ఏమనగా,

నా క్లయింట్లు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, కాకరపల్లి గ్రామ కాపురస్తులు బంటుపల్లి (లేటు) చెల్లయ్య గారి కుమారుడు **బంటుపల్లి కన్నారావు,** ది.22-08-2022న ద.నెం.**5970/2022**, (SRO సామర్లకోట) ద్వారా కొనుగోలుచేసిన ఆస్తిని నా క్లయింట్లు కొనుగోలు చేయుటకు ఒక ఒప్పందం కుదుర్చుకొని యున్నారు.

కావున యావన్మంది లోకులకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్లు కొనుగోలు చేయు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి గురించి ఎవ్వరికైన, ఏ విధమైన క్లెయిములు, ఆక్షేపణలు, హక్కులు ఉన్నయెడల ఈ దిగువ అడ్రసుకు లిఖితపూర్వకముగా తగిన ఆధారములతో వారం రోజులలోపు తెలియ పరచుటకు కోరడమైనది. అట్లు వారం రోజులలోపు ఏ విధమైన ఆక్షేపణలు రానియెడల, షెడ్యూలు దాఖలా ఆస్తిని నిర్వివాద, నిష్పేచీ ఆస్తిగా భావించి నా క్లయింట్లు క్రయ దస్తావేజును పొందెదరు. తదుపరి వచ్చు ఏ విధమైన క్లెయిములు నా క్లయింటును బైండు చేయజాలవు.

షెడ్యూలు: పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సామర్లకోట సబు రిజిస్ట్రారులో చేరిన తిమ్మాపురం గ్రామ పంచాయితీకి చెందిన తిమ్మాపురం గ్రామం తాలూకు సర్వే నెం.358రు దాఖలా యం.0.45ట్లులో యం.0.25ట్లు లేక 1210 చ॥గ॥లలో 129.26 చ॥గ॥లు స్థలము మరియు సర్వే నెం.358రు తాలూకు యం.1.03 ట్లునూ, సర్వే నెం.355/3, 355/4ర్లులో యం.0.72ట్లున్నూ వెరశి యం.1.75 ట్లు భూమిన్ని, యితర్లు తాలూకు భూములతో కలిపి యిండ్ల స్థలముగా విభజించి లే-అవుట్ చేయించి సదరు లే-అవుట్ ప్లానును ది డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, హైదరాబాద్ వారిచే ఎల్.పి. నెం.28/1998రుగా అప్రూవల్ కాబడిన లే-అవుట్ ప్లాను దాఖలా ప్లాట్లలో **ప్లాటు నెం.47**రుకు పడమరవైపు గల 245 చ॥గ॥లలో 72.40 చ॥గ॥లు వెరశి ఏకప్రతిగా గల **201.66 చ॥గ॥లు** లేక 168.60 చ॥మీ॥లు ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు, కొల్లల వివరం: **తూర్పు:** అ.55 అం.0లు - బంటుపల్లి నాగమణి గారి వల్ల క్రయం పొందిన స్థలం, **పడమర:** అ.55 అం.0లు - బెజవాడ వెంకటరత్నం గారి వల్ల క్రయం పొందిన స్థలం, **ఉత్తరం:** అ.33 అం.0లు - 33 అ॥లు వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** అ.33 అం.0లు - బెజవాడ సీతారామస్వామి గారి వల్ల క్రయం పొందిన స్థలం. సదరు హద్దుల మధ్యస్తమైన 201.66 చ॥గ॥లు ఖాళీ నివేశన స్థలము యావత్తు యీజిమెంటు హక్కులు అందలి సర్వం సహా.

K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు), అడ్వకేట్,
డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

ప్రకటన

నా క్లయింట్లు కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ సిటీ, ఎస్.అచ్యుతాపురం, మధురానగర్, గాంధీనగర్, డో.నెం.2-71/1రు కారురుస్తులు కొల్లాబత్తుల సమాధానం గారి కుమారుడు **కొల్లాబత్తుల విజయ కుమార్** మరియు వీరి భార్యన్నూ, గోడి సాలామాన్ రాజు గారి కుమార్తెన్నూ అయిన **గోడి (కొల్లాబత్తుల) సోని** గార్లు నాకు యిచ్చిన సంజాయిషీపై యావన్మంది లోకులకు తెలియజేయునది ఏమనగా,

నా క్లయింట్లు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, కాకరపల్లి గ్రామం, డో.నెం.1-98రు కాపురస్తులు బంటుపల్లి కన్నారావు గారి భార్య **బంటుపల్లి నాగమణి,** ది.22-08-2022న ద.నెం.**5969/2022**, (SRO సామర్లకోట) ద్వారా కొనుగోలు చేసిన ఆస్తిని నా క్లయింట్లు కొనుగోలు చేయుటకు ఒక ఒప్పందం కుదుర్చుకొని యున్నారు.

కావున యావన్మంది లోకులకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్లు కొనుగోలు చేయు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి గురించి ఎవ్వరికైన, ఏ విధమైన క్లెయిములు, ఆక్షేపణలు, హక్కులు ఉన్నయెడల ఈ దిగువ అడ్రసుకు లిఖితపూర్వకముగా తగిన ఆధారములతో వారం రోజులలోపు తెలియ పరచుటకు కోరడమైనది. అట్లు వారం రోజులలోపు ఏ విధమైన ఆక్షేపణలు రానియెడల, షెడ్యూలు దాఖలా ఆస్తిని నిర్వివాద, నిష్పేచీ ఆస్తిగా భావించి నా క్లయింట్లు క్రయ దస్తావేజును పొందెదరు. తదుపరి వచ్చు ఏ విధమైన క్లెయిములు నా క్లయింటును బైండు చేయజాలవు.

షెడ్యూలు: పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సామర్లకోట సబు రిజిస్ట్రారులో చేరిన తిమ్మాపురం గ్రామ పంచాయితీకి చెందిన తిమ్మాపురం గ్రామం తాలూకు సర్వే నెం.358రు దాఖలా యం.0.45ట్లులో యం.0.25ట్లు లేక 1210 చ॥గ॥లలో 119.17 చ॥గ॥లు స్థలము మరియు సర్వే నెం.358రు తాలూకు యం.1.03 ట్లునూ, సర్వే నెం.355/3, 355/4ర్లులో యం.0.72ట్లున్నూ వెరశి యం.1.75 ట్లు భూమిన్ని, యితర్లు తాలూకు భూములతో కలిపి యిండ్ల స్థలముగా విభజించి లే-అవుట్ చేయించి సదరు లే-అవుట్ ప్లానును ది డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, హైదరాబాద్ వారిచే ఎల్.పి. నెం.28/1998రుగా అప్రూవల్ కాబడిన లే-అవుట్ ప్లాను దాఖలా ప్లాట్లలో **ప్లాటు నెం.47**రుకు పడమరవైపు గల 245 చ॥గ॥లలో 82.49 చ॥గ॥లు వెరశి ఏకప్రతిగా గల **201.66 చ॥గ॥లు** లేక 168.60 చ॥మీ॥లు ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు, కొల్లల వివరం: **తూర్పు:** [illegible], **పడమర:** [illegible], **ఉత్తరం:** అ.33 అం.0లు - 33 అ॥లు వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** అ.33 అం.0లు - బెజవాడ సీతారామస్వామి గారి వల్ల క్రయం పొందిన స్థలం. సదరు హద్దుల మధ్యస్తమైన 201.66 చ॥గ॥లు ఖాళీ నివేశన స్థలము యావత్తు యీజిమెంటు హక్కులు అందలి సర్వం సహా.

K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు), అడ్వకేట్,
డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

ప్రకటన

నా క్లయింట్లు కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ సిటీ, ఎస్.అచ్యుతాపురం, మధురానగర్, గాంధీనగర్, డో.నెం.2-71/1రు కారురుస్తులు కొల్లాబత్తుల సమాధానం గారి కుమారుడు **కొల్లాబత్తుల విజయ కుమార్** మరియు వీరి భార్యన్నూ, గోడి సాలామాన్ రాజు గారి కుమార్తెన్నూ అయిన **గోడి (కొల్లాబత్తుల) సోని** గార్లు నాకు యిచ్చిన సంజాయిషీపై యావన్మంది లోకులకు తెలియజేయునది ఏమనగా,

నా క్లయింట్లు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం గ్రామ కాపురస్తులు బెజవాడ వీరవెంకట సత్యనారాయణ గారి భార్య **బెజవాడ రామలక్ష్మి,** ది.22-08-2022న ద.నెం.**5972/2022**, (SRO సామర్లకోట) ద్వారా కొనుగోలు చేసిన ఆస్తిని నా క్లయింట్లు కొనుగోలు చేయుటకు ఒక ఒప్పందం కుదుర్చుకొని యున్నారు.

కావున యావన్మంది లోకులకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్లు కొనుగోలు చేయు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి గురించి ఎవ్వరికైన, ఏ విధమైన క్లెయిములు, ఆక్షేపణలు, హక్కులు ఉన్నయెడల ఈ దిగువ అడ్రసుకు లిఖితపూర్వకముగా తగిన ఆధారములతో వారం రోజులలోపు తెలియ పరచుటకు కోరడమైనది. అట్లు వారం రోజులలోపు ఏ విధమైన ఆక్షేపణలు రానియెడల, షెడ్యూలు దాఖలా ఆస్తిని నిర్వివాద, నిష్పేచీ ఆస్తిగా భావించి నా క్లయింట్లు క్రయ దస్తావేజును పొందెదరు. తదుపరి వచ్చు ఏ విధమైన క్లెయిములు నా క్లయింటును బైండు చేయజాలవు.

షెడ్యూలు: పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సామర్లకోట సబు రిజిస్ట్రారులో చేరిన తిమ్మాపురం గ్రామ పంచాయితీకి చెందిన తిమ్మాపురం గ్రామం తాలూకు సర్వే నెం.358రు దాఖలా యం.0.45ట్లులో యం.0.25ట్లు లేక 1210 చ॥గ॥లలో 46.66 [illegible] ... ప్లాటు నెం.47రుకు [illegible] గల 155 చ॥గ॥లలో [illegible] 201.66 చ॥గ॥లు లేక 168.60 చ॥మీ॥లు ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు, కొల్లల వివరం: [illegible] సదరు హద్దుల మధ్యస్తమైన 201.66 చ॥గ॥లు ఖాళీ నివేశన స్థలము యావత్తు యీజిమెంటు హక్కులు అందలి సర్వం సహా.

K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు), అడ్వకేట్,
డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196